ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 16, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# రన్ ఫర్ షీ 2026

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 5ఖ రన్ 10ఖ రన్‌లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






## అయ్యప్ప సొసైటీలో ఆకాశమే హద్దుగా మేడలు

# పాతలాన్ని అంటుతున్న సెల్లార్లు

-తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు -ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం

శేరిలింగంపల్లి,జనవరి 15 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా, చంద్ర నాయక్ తాండలో భారీగా అక్రమ నిర్మాణాలు ఆకాశమే హద్దుగా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాదాపూర్,అయ్యప్ప సొసైటీ,సర్వే ఆఫ్ ఇండియా,చంద్ర నాయక్ తాండ, పలు భూములు కోర్టు పరిధిలో ఉన్న విషయాన్ని అటు నిర్మాణాదారులు కానీ ఇటు అధికారులు కానీ అవి ఏమి తమకు పట్టనట్లు భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. మేము ఎంత అవినీతి చేసిన మమ్ములను ఇక్కడి నుండి వేరే చోటికి పంపిస్తారు కానీ మా ఉద్యోగం సేఫ్ అని టౌన్ ప్లానింగ్ అధికారుల నమ్మకం. ప్లాట్ నెంబర్ 109,133,417 ఇలా చెప్పుకుంటూ వెళ్తే వందల కొద్ది ఉన్నాయి.ఎటువంటి

## పేదల సొంతింటి కల

# నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

- మల్లారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి): పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు మల్లారెడ్డి గూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, ఆనందానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు.

## వైద్యరంగంలో మరో

# విప్లవాత్మక మార్పు...

- రోగి నిలబడి ఉండగానే ఎంఆర్ఐ స్కాన్ పరీక్ష
- ఎసోట్ జీ-స్కాన్, ఓపెన్ వెయిట్ బేరింగ్, ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రారంభించిన బండి రమేష్




## అత్తాపూర్ లో ప్రభుత్వ భూమిలో

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

- భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలు
- 250 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్
- ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడడంతో స్థానికుల హర్షం



# పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి గౌరవిద్దాం

**- సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**

**- కార్మికులకు పారిశుద్ధ్య కిట్లు పంపిణీ**



**యాచారం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** నిత్యం మలిన వ్యర్థాలతో సహవాసం చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించడం అందరి బాధ్యతని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ చెప్పారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా మేడిపల్లి నక్కర్తలో గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి సర్పంచ్ పారిశుద్ధ్య కిట్లు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ పరిశుభ్రతయే ప్రధాన బాధ్యతగా వహించి కార్మికులు నిరంతరం శ్రమించి పనిచేస్తారని చెప్పారు. ఉదయమే గ్రామంలో అన్ని వీధులను శుభ్రపరుస్తూ పరిశుభ్రతతో ఆహ్లాద వాతావరణం నెలకొనేలా అందిస్తున్న వారి సేవలు అనిర్వచనీయమని చెప్పారు. క్రమం తప్పకుండా వారి సొంత ఇంటి వలె వీధుల్ని శుభ్రం చేస్తూ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి అన్నారు. కార్మికులు సురక్షితమైన పని పద్ధతులు పాటించేలా వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పాలాభిషేకం**





**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో పలు ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకి కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక ప్రజలు పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వెంకట్ రెడ్డి నగర్ పరిధిలో డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్లు, బాక్స్ డ్రెయిన్‌లు, కమ్యూనిటీ సదుపాయాలు, సమాధి స్థల అభివృద్ధి వంటి మొత్తం రూ. 8.36 కోట్ల విలువైన 15 అభివృద్ధి పనులు మంజూరు చేయబడ్డాయి. ఈ పనులు పూర్తయితే కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం తో పాటు ప్రజలకు మరింత సౌకర్యం కలుగనుంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలకి కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు డా. బి. వి చారి ఆధ్వర్యములో, ఈ కార్యకమ్మానికి ముఖ్యతిధిగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రాజు, గణేష్ దినేష్ మద్దూరి శ్రీనివాస్, సంతోష్ బాలకృష్ణ, అబ్బు, కైసర్ నవీన్ అలాగే మహిళ నాయకురాళ్ళు రాధమ్మ, యాదమ్మ , రాజ్యలక్ష్మి, రేఖ, ఐశ్వర్య, జరీనా, పాల్గొని వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాప్ ప్రాంగణంలో స్వీట్ పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మల్లారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం**





**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు మల్లారెడ్డి గూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, ఆనందానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లను పొందిన కుటుంబాలు సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు కుర్వ మంగమ్మ మల్లేష్, బండారి శైలజ ఆగిరెడ్డి, కృష్ణ నాయక్, సుచిత బలవంత రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ యాదవ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మహేందర్, శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల చింటూ, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పునర్విక గ్రామీణ మేలను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చి 15 ప్రజా జ్యోతి** ఉప్పల్ ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన గ్రామీణ మేల లో పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం జరిగిన పునర్విక గ్రామీణ మేల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "పునర్విక గ్రామీణ మేళా గ్రామీణుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే ఒక గొప్ప వేదిక. రైతులు, కళాకారులు, మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేస్తూ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది అన్ని మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ గ్రామీణాభివృద్ధికి మార్గం చూపే ఈ మేళాను విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి, సోమ బాలమణి, బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్, బచ్చ రామ్ మరియు ఇతర మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు





# రన్ ఫర్ షీ 2026

**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 5ఖరన్ 10ఖరన్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్ మార్చి 15 ప్రజా జ్యోతి** మహిళల శక్తి, సామర్థ్యాలను గౌరవిస్తూ నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ రన్నెర్స్ సంస్థ డి ఎస్ ఎల్ వద్ద నిర్వహించింది మహిళల ఆరోగ్యం ఫిట్‌నెస్ పై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ రన్ జరిగింది. ఈ కార్యక్రమంలో 5కె 10కె విభాగాలలో పురుషులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్ బంటి నిర్వహకులు అర్జున్ సతీష్ సునీల్ దేవయాని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బాగయత్తు హెచ్ఎండిఏ లేఔట్ లో ఉచిత వైద్య శిబిరం

**- ముఖ్య అతిధులుగా మందముల పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో యశోద ఆస్పత్రి ఆధ్వర్య ంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వరి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ప్రయోజనం ఉంటుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా విప్లవ్ రెడ్డి ని వేవ్ సెలూన్, టర్బో ఫిట్ జిమ్ యాజమాన్యాన్ని అభినందించారు అదేవిధంగా ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచేసాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, రక్తపోటు, బిపి , కీళ్ల నొప్పులు, ,షుగర్, కొలెస్ట్రాల్, కంటి చెవ్వు, చర్మ పరీక్షలు, అవసరమైన వారికి ఉచిత సలహాలు, మందులు అందిస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు నిర్వాహకులు విప్లవ రెడ్డి వేవ్ సెలూన్ ఌ టర్బోఫిట్ జిమ్ ఉప్పల్ బాగాయత్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు ఈగ సంతోష్ ముదిరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వంశీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి చర్ల సుధాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి పూజారి హనుమంతు, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, భాస్కర్ రెడ్డి, హరీష్, సురేష్, పవన్, శ్యామ్, పి సి రావు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# కామాక్షిపురం కాలనీ లో ఘనంగా కరాటే బెల్ట్ గ్రాడింగ్ వేడుకలు

## - ముఖ్యఅతిథిగా అకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ మార్చి 15 ప్రజా జ్యోతి** ఆదివారం కామాక్షిపురం జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్‌లో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రాడింగ్ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అరుణ్ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు సర్టిఫికెట్లు, బెల్టుల అందజేసారు. అరుణ్ గారు మాట్లాడుతూ 10 ఏళ్లుగా ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్ బి. నవీన్ నాయక్ కృషికి పిల్లలను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి క్రమశిక్షణతో పాటు ఆత్మరక్షణ, మనోధైర్యాన్ని ఇస్తునందుకు అభినందించారు. గ్రౌండ్‌లో లైట్స్, మట్టి వంటి సౌకర్యాలు కల్పిస్తామని. పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నవీన్ నాయక్ కరాటే అకాడమీలో చేరి ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణను నేర్చుకొని మట్టిలో మాణిక్యాల్లా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ సుదర్శన్ మాస్టర్ విశ్వనాథం పలువురు కాలనీ వాసులు మరియు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ శివ రఘు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబానికి సొంత ఇల్లు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, మార్చి 15,(ప్రజాజ్యోతి)** ఇల్లులేని ప్రతీ కుటుంబానికి సొంత ఇల్లు సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు (ఉద్దెమర్రి) లో లబ్ధిదారులైన జూపల్లి ఎల్లమ్మ యాదయ్య లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు గౌరవప్రదమైన నివాసం లభిస్తోందనీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతీ అర్హత కుటుంబం ఇల్లు కలిగే వరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాజిగల్ల భూపాల్ , జెర్రిపోతుల నర్సింలు, ఉద్దెమర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి వెంకటేష్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ఆకుల నాగేష్, తిరిపిగళ్ల శ్రీనాథ్, రాజు, పోతారం శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్ మార్చ్ 15 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యాక్రమాలలో భాగంగా ఈరోజు కల్పవృక్ష యువ కళా కేంద్ర సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమధ్య అరుణ ఆధ్వర్యం లో పిల్లలు కర్ణాటక గాత్ర కచేరి,, వయోలిన్ భరతనాట్యం ప్రదర్శనల తో పాటు "సంపూర్ణ రామాయణం" నాటకం ప్రదర్శించి మెప్పించారు. హర్ష, లీవెన్త్, రిషిత, ఖుషి, హరిణి, కృతిక, మేఘనాథ్, ధన్వి, అభినవ్ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..262 మందిపై కేసులు

## -సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్



**శేరిలింగంపల్లి,మార్చ్ 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 262 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 205 ద్విచక్ర వాహనదారులు, 05 ఆటోలు, 50 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---233 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 10 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (09.03.2026--14.03.2026) లో మొత్తం 187 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 02 మందికి జరిమానా, జైలు శిక్ష, 23 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 162 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# కార్పొరేట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధిస్తాం:

## -రవికుమార్ యాదవ్

## -ఆఫీస్ పెట్ బిజెపి డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి,మార్చ్ 15 (ప్రజాజ్యోతి):** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తాం అని హఫీజ్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ అన్నారు. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమితులైన సందర్భంగా, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మసీద్ బండ బీజేపీకార్యాలయంలో వారిని హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అసెంబ్లీలో అత్యధిక కార్పొరేటర్ స్థానాలలో విజయం సాధిస్తాం, బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరించి, అవినీతి కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను అడ్డుకుంటాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు కలివేముల మనోహర్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రావు, బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్, సుబ్బారావు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్, రవి ముదిరాజ్ , గంగుల అశోక్ నాయి, రాజ్ కుమార్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు నరసింహ, మల్లేష్ ,రాజేష్ ,గిరీ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులే ఆరోగ్య సైనికులు



## - సర్పంచ్ డేరంగుల శంకర్

## - పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

**యాచారం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** ప్రజారోగ్య పరిరక్షణ, పరిశుభ్రతలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులే అసలైన హీరోలని సర్పంచ్ డేరంగుల శంకర్ కార్మికులను కొనియాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మల్కీజుగూడలో సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సబ్బులు, నూనెలు అందజేసి కార్మికులను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, వార్డు సభ్యులు కొలం శ్రీకాంత్ రెడ్డి పదిమంది కార్మికులకు సబ్బులు, నూనెలు, టవల్స్ సమకూర్చగా వాటిని కార్మికులకు అందజేశారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు పరిశుభ్రతకు ప్రాధాన్యత నిచ్చి చెత్త సేకరణ, డ్రైనేజీలు శుభ్రం చేయడం, వీధుల్లో వ్యర్థాలను సేకరిస్తారని చెప్పారు. పరిశుభ్రతలోకార్మికులే ఆరోగ్య సైనికులు అని వారి సేవలను కొనియాడారు. సబ్బులు, నూనెలు సమకూర్చిన సుధాకర్ కు, కొలం శ్రీకాంత్ రెడ్డి కి గ్రామపంచాయతీ పాలకవర్గం, కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో ఆకాశమే హద్దుగా మేడలు పాతలాన్ని అంటుతున్న సెల్లార్లు

**-తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**-ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం**





**శేరిలింగంపల్లి,జనవరి 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అయ్యప్ప సొసైటీ, సర్వే ఆఫ్ ఇండియా, చంద్ర నాయక్ తాండ లో భారీగా అక్రమ నిర్మాణాలు ఆకాశమే హద్దుగా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాదాపూర్,అయ్యప్ప సొసైటీ,సర్వే ఆఫ్ ఇండియా,చంద్ర నాయక్ తాండ, పలు భూములు కోర్టు పరిధిలో ఉన్న విషయాన్ని అటు నిర్మాణాదారులు కానీ ఇటు అధికారులు కానీ అవి ఏమి తమకు పట్టనట్లు భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. మేము ఎంత అవినీతి చేసిన మమ్ములను ఇక్కడి నుండి వేరే చోటికి పంపిస్తారు కానీ మా ఉద్యోగం సేఫ్ అని టౌన్ ప్లానింగ్ అధికారుల నమ్మకం. ప్లాట్ నెంబర్ 109,133,417 ఇలా చెప్పుకుంటూ వెళ్తే వందల కొద్ది ఉన్నాయి. ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుల దగ్గర స్లాబ్ కు ఇంత అని మాట్లాడుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో వారి జేబులు నింపుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. పత్రికలలో వచ్చిన, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన, చేసిన వాట్సాప్ లలో ఫిర్యాదులు చేసిన,స్వయంగా వచ్చి ఫిర్యాదులు చేసినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చాం అని పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారు. అక్రమ నిర్మాణాల గురించి పత్రికలలో రాసి రాసి జర్నలిస్టులకే విసుగు వస్తుంది కానీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవట్లేదని స్థానికులు తెలిపారు. అయ్యప్ప సొసైటీలో కొందరు మధ్యవర్తులు ,,పలుకుబడి గల వ్యక్తులు అం తా మేమే చూసుకుంటాం అని నిర్మాణ యజమానుల దగ్గర లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని గుసగుసలు వినపడుతున్నాయి. మీరు ఎన్ని అంతస్తులైనా వేసుకోండి ఎంత లోపలికైనా సెల్లార్లు నిర్మించండి అన్ని మేం చూసుకుంటాం అని మధ్యవర్తులు అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.



ఇలా అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటూ పోతే బావి తరాలవారికి మన పిల్లలకి నడవడానికి రోడ్లు సరిపోవు త్రాగడానికి నీరు సరిపోదు డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటికే ఏ రోడ్ల వెంబడి పోయిన కాలువలై పారుతున్నాయి. ఇవి ఏవి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అటు ప్రభుత్వము కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. అదేవిధంగా ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయం గండి పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్కిల్ 50 లో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

# మచ్చ బొల్లారం డివిజన్‌లో రూ.58 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**-రంజాన్ తౌఫా పంపిణీ**



**అల్వాల్ మార్చ్ 15 (ప్రజా జ్యోత)** మచ్చ బొల్లారం మున్సిపల్ పరిధిలోని 190, 191 డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ఆధ్వర్యంలో లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో రూ. 30 లక్షలు, శ్రావంతి నగర్‌లో రూ. 28 లక్షల వ్యయంతో మొత్తం రూ. 58 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో రెండు కాలనీల్లో అంతర్గత రహదారి సదుపాయాలు మెరుగుపడి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుతుందని తెలిపారు. కాలనీల అభివృద్ధి కోసం చేపట్టిన ఈ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు అభినందించారు. అనంతరం అంబేద్కర్ నగర్‌లోని మస్జిద్–ఏ–మదీనా వద్ద పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సుమారు 250 కుటుంబాలకు రంజాన్ తౌఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. లక్ష్మీ ఎన్‌క్లేవ్ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, రాజేందర్ యాదవ్, రాజేందర్ రెడ్డి, కడియాల శ్రీనివాస్, ఏ. సురేష్, నారాయణ రెడ్డి, తమిళ్ శ్రీనివాస్, హీరా సింగ్, సుధీర్ కుమార్, వీర కుమారి, హేమంత్ సిద్ధు, ఆదితి, అ–ర్నుషి తదితరులు పాల్గొన్నారు. శ్రావంతి కాలనీ నుంచి అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అగమ్ రెడ్డి, ట్రెజరర్ లక్ష్మీనారాయణ, ప్రశాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు హాజరయ్యారు. అంబేద్కర్ నగర్ మస్జిద్–ఏ–మదీనా సభ్యులు అమ్జద్ ఖాన్ (అధ్యక్షుడు), చంద్ ఖాన్ (ఉపాధ్యక్షుడు), షేక్ సల్మాన్ (సెక్రటరీ), షౌకత్ అలీ బేగ్ (ట్రెజరర్), మహ్మద్ ఇమ్రాన్ (జాయింట్ సెక్రటరీ), ట్రస్టీలు అహ్మద్ అలీ, అశ్వాక్, ఆజమ్, నవాజ్, ఖాజా వలి, షబ్బీర్ అహ్మ



# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి15(ప్రజాజ్యోతి)** మాట తప్పను మడమ తిప్పనంటూ నిరూపిస్తున్నారు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్. చిన్న రావిరాల గ్రామపంచాయతీ పరిధిలోని విశ్వశాంతి కాలనీలో నివసించే సల్లంగుల కృష్ణ దంపతుల కుమార్తె వివాహానికి తాను ఆర్థిక సాయం అందజేస్తానంటూ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారికి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం చిన్న రావిరాల గ్రామపంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో ఆయన సర్పంచ్ గా గెలుపొందడం జరిగింది. వారి అవసరాల కోసం ఎన్నికల్లో నెరవేర్చలేని ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పే నేటి రోజుల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ బీద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 5.116( అక్షరాల ఐదువేల నూట పదహారు రూపాయలు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సల్లంగుల కృష్ణ దంపతులు సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సద్దిపల్లి శిరీష శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆకిటి రామకృష్ణారెడ్డి,నారెడ్డి రిషిత, సతీష్ రెడ్డి, రాపూలు మల్లేష్, బండారి సత్యనారాయణ, చెరుకు భాగ్యలక్ష్మి, కారెడ్ల ఎల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, జంగం బాల్రెడ్డి, కడవేరు శ్రీనివాసరావు, గండికోట అశోక్, గండికోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిజన్ బస్తీ సమీపంలో రంజాన్ బహుమతుల పంపిణీ

**మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్ మార్చ్ 15 (ప్రజా జ్యోతి)** అల్వాల్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు హరిజన్ బస్తీ సమీపంలోని మస్జిద్–ఇ–అమ్మార్ వద్ద లబ్ధిదారులకు రంజాన్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబాలకు అవసరమైన వస్తువులను అందజేసి, పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయూబ్, రెహ్మత్, అలీ, అరుణ్, అంజయ్య, లోకేష్, లింగారెడ్డి, పోచయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారి సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి)** 125 –గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ – ఏ లోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ, నాగదేవత దేవాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు అశోక్, యాదయ్య, చిత్తారీ, నగేష్, కిష్టయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, దూలప్ప, బోయిని మహేష్, సాయి బాబా, నవీన్, శివా నాయక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ 295 డివిజన్ లోని డిపీఎస్ స్కూల్ మార్గంలో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన సాన్ ఫోర్ట్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లే స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్లే స్కూల్ అంటే ఇటుకలు మరియు సున్నాలతో కూడిన భవనం మాత్రమే కాదని ఇది పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే స్థలమని తెలిపారు. ప్లే స్కూల్ అనేది ఉత్సుకత, దయను పెంపొందించే మరియు ఆట ద్వారా నేర్చుకోవడంలో ఆనందాన్ని నేర్పే ప్రదేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతరావు, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, బైండ్ల గోపాల్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు స్థానిక నాయకులు, ప్లే స్కూల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- కేసారం (13వ వార్డులో) ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం**



**చేవెళ్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి):** గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కేసారం ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్ పాల్గొని రోడ్లను శుభ్రం చేస్తూ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంటి పరిసరాలు, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే చెప్పారు. పట్టణాన్ని శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నడిమొల్ల శంకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మద్దెల చింటూ, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.




# గాజులరామారం డివిజన్ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ కోటగుట్ట పెద్దమ్మతల్లి బోనాలు మరియు జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 15(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని చింతల్ చెరువు వద్ద వెలిసిన కోట గుట్ట శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు మరియు జాతర మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కోటగుట్ట పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం లిరోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో గల (శ్రీరామ్ నగర్) లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు...



# రంజాన్ మాసం సహనం సోదరభావానికి ప్రతీక: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**- రంజాన్ కానుకలు పంపిణీ చేసిన కార్పొరేటర్**




**శేరిలింగంపల్లి, మార్చ్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్... నెహ్రూనగర్ మస్జీద్ ఈ నూరని వద్ద నిర్వహించిన రంజాన్ తోఫా కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రంజాన్ మాసం అనేది ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన కాలంగా భావిస్తారని అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు చేస్తూ ఆధ్యాత్మిక భావనతో ఈ మాసాన్ని గడుపుతారని ఈ నేపథ్యంలో ముస్లిం సోదరులకు సహాయంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రంజాన్ తోఫాలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ తోఫా అందజేస్తున్నామని తెలుపుతూ.. అందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ ఈ నూరని ప్రెసిడెంట్ షైక్ గఫర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఖాదర్ ఖాన్, గఫుర్, తహేర్, ఇర్ఫాన్, సల్మాన్, షైబాజ్, అలీం, ముక్రమ్, నసీమ్, ఇబ్రహీం, షాదిక్, జైనుద్దీన్, జావీద్, దస్తగిర్, ఖలేద్, వెంకటయ్య స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజి గ్యాస్ సరఫరాపై గందరగోళం

**- కృత్రిమ కొరత సృష్టించే వారిపై విజిలెన్స్ దర్యాప్తు జరగాలి**

**- తాళ్ళపల్లి రమేష్ గుప్తా**



**మేడ్చల్, మార్చి 15 (ప్రజాజ్యోతి):** దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయంలో ఏర్పడుతున్న పరిస్థితులు ప్రజల్లో గందరగోళం, భయాందోళనలు కలిగిస్తున్నాయని తెలంగాణ ఫోరం ఫర్ ఆర్టిఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళపల్లి రమేష్ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వాలు ఎల్పిజి సిలిండర్ల కొరత లేదని, అవసరమైనంత సరఫరా అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేవని వినియోగదారులు చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. కొందరు ఎల్పిజి డీలర్లు గ్యాస్ సరఫరాను ఆలస్యం చేయడం, కొరత ఉందని చెప్పడం వల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికలలో గ్యాస్ కొరతపై పలు రకాల సందేశాలు వైరల్ అవుతూ ప్రజల్లో అనవసర భయాందోళనలు కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం గ్యాస్ సరఫరా సమృద్ధిగా ఉందని ప్రకటిస్తున్న సమయంలో స్థానిక స్థాయిలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు కనిపిస్తున్నాయో సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని రమేష్ గుప్తా అన్నారు. ఎక్కడైనా కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని కూడా స్పష్టంగా గుర్తించాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ సరఫరా వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై దర్యాప్తు చేపట్టి నిజానిజాలను వెలికితీయాలని రమేష్ గుప్తా డిమాండ్ చేశారు. అలాగే తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను భయాందోళనలకు గురిచేసే వ్యక్తులు లేదా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన ఎల్పిజి సిలిండర్లు సకాలంలో అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, సరఫరా వ్యవస్థలో పారదర్శకతను పెంచాలని తాళ్ళపల్లి రమేష్ గుప్తా సూచించారు. ప్రజల్లో ఉన్న సందేహాలను తొలగించేందుకు ప్రభుత్వం స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# శంషాబాద్ లో ఘనంగా మంచర్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, మార్చి 15 (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని శంషాబాద్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి, మాడపాటి నరేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శంషాబాద్ లో పటాకులు కాల్చి, శ్రీనివాస్ తో కేక్ కట్ ఛేహించి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంచర్ల శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన రాజకీయ జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి , మాడపాటి నరేందర్ మాట్లాడుతూ ప్రజా సేవలో మంచర్ల శ్రీనివాస్ మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, శివ రెడ్డి, పెట్రోల్ సాయి, వీరమళ్ళ హన్మంత్ ముదిరాజ్, చరణ్, మంచర్ల కిట్టు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అత్తాపూర్ లో ప్రభుత్వ భూమిలో

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

**-భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలు**

**- 250 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

**- 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్**

**- ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడడంతో స్థానికుల హర్షం**




**రాజేంద్రనగర్, మార్చి 15 (ప్రజా జ్యోతి)** అత్తాపూర్ లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు కొరడా ఝులిపించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ రూ. 250 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. చుట్టూ దేవాలయాలు.. మధ్యలో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి ఆనుకుని సిక్కులకు సంబంధించిన సమాధి ఉంది. ఒక వైపు దేవాలయాలకు కేటాయించాలని.. మరో వర్గం సిక్కులకు ఇవ్వాలని స్థానికంగా ఎప్పటి నుంచో వివాదం నెలకొని ఉంది. ఎవరికి వారు తమదంటూ వాధిస్తూ వచ్చారు. ఇటీవల సిక్కులు తమకు ఈ భూమిని కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్థలం విషయంపై సరైన నిర్ణయం తీసుకోవాలని జనవరి నెల 29న జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇందుకు గాను 3 నెలల సమయం ఇచ్చింది. ఈ లోగా సిక్కు మతస్తులు 2.34 ఎకరాల చుట్టూ టిన్ షీట్లతో ప్రహరీ నిర్మించి వారి ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో వివాదం తలెత్తింది. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ అక్రమ నిర్మాణాల పరిశీలన**

మీడియాలో వచ్చిన కథనాలతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు ఇటీవల పరిశీలించారు. ఇరు వర్గాలతో మాట్లాడారు. సంబంధిత పత్రాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం టిన్ షీట్లతో వేసిన ప్రహరీని తొలగించారు. ఆ వెంటనే 2.34 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా హైడ్రాతో కలసి పోలీసులు, రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. సిక్కుల సమాధి ఉన్న స్థలం 366 గజాల స్థలాన్ని వదిలిపెట్టి మిగతా భూమి చుట్టూ ఫెన్సింగ్ శారు. దీంతో అక్కడ సమస్య పరిష్కారమైంది. దశాబ్దాల సమస్యకు హైడ్రా పరిష్కారం చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందంటూ కొనియాడారు.



# ఘనంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం

**-గ్రామ సేవకులకును గౌరవించుకోవడం మనందరి బాధ్యత**

**-రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్...**



**తలకొండపల్లి మార్చ్15 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ఆదివారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు .గ్రామాభివృద్ధిలోనూ,పరిశుభ్రతలోనూ అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ బాగు కోసం,ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిరోజూ కష్టపడే గ్రామ పంచాయతీ సిబ్బంది అసలైన క్షేత్రస్థాయి హీరోలని కొనియాడారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే లక్ష్య సాధనలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర వెలకట్టలేనిదని సూచించారు. వారికి తమదైన శైలిలో కిరాణా సామాను అందించి ప్రోత్సహించారు. సన్మానం పొందిన వారిలో సిబ్బంది మీసాల మల్లయ్య,కాకి కిష్టయ్య,దొరబాయి నరసింహ,మీసాల యాదమ్మ,కాకి బాలమణి,కాకి అంజమ్మ,కాకి లక్ష్మమ్మ,కాకి నాగమణి,పబ్బ మల్లమ్మ, పేరుమల్ల లక్ష్మమ్మలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్‌కు,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్ నాయక్,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,మిద్దెల భార్గవి,సప్పిడి సునీత,దొరుబాయి లాలమ్మ,కటికెల మధు యాదవ్, పెరుమళ్ళ నరేష్,గ్రామ పెద్దలు చిన్న హరి మోహన్ రెడ్డి,పోలే చిన్న రామయ్య,సప్పిడి జంగయ్య,ఎండి సలీం,మీసాల ఆంజనేయులు,చిల్కం శేఖర్,పబ్బ సంపత్ కుమార్,రొయ్యల చిన్నయ్య మరియు సప్పిడి శివ,సాల్వయ్య పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**- సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్**

**యాచారం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** పరిశుభ్రతయే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ పరిశుభ్రతకు తోడ్పడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి అని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. తాడిపర్తిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేసే వారిని ఘనంగా సన్మానించారు. కార్మికుల కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్బులు, నూనెలతో ఇతర వస్తువులను అందజేశారు. నిరంతరం చెత్త వ్యర్థ పదార్థాలతో దర్శనమిచ్చే పారిశుద్ధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజా ఆరోగ్యానికి ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. సమాజ ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమ పడుతున్న వారి కృషిని ప్రశంసించాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వైద్యరంగంలో మరో విప్లవాత్మక మార్పు...

**- రోగి నిలబడి ఉండగానే ఎంఆర్ఐ స్కాన్ పరీక్ష**

**-ఎసోట్ జీ-స్కాన్, ఓపెన్ వెయిట్ బేరింగ్, ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రారంభించిన బండి రమేష్**






**కూకట్ పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** వైద్య రంగంలో మరో విప్లవాత్మక సాంకేతికత భాగ్యనగరానికి అందుబాటులోకి వచ్చింది. కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ లో మల్లికా ఆసుపత్రిలో తెలంగాణలోనే మొట్టమొదటి ఎసోట్ జీ–స్కాన్, ఓపెన్ వెయిట్ బేరింగ్, ఎంఆర్ఐ యంత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రారంభించారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాల్లో కేవలం పడుకున్న స్థితిలోనే పరీక్ష చేస్తారు. కానీ ఈ కొత్త సాంకేతికతతో రోగి నిలబడి ఉన్నప్పుడు వెన్నెముక, కీళ్లపై పడే బరువును బట్టి సమస్యను ఖచ్చితంగా గుర్తించవచ్చు. ప్రముఖ వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ జె. నరేష్ బాబు నేతృత్వంలోని మల్లికా ఆసుపత్రి, ఈ అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వెన్నెముక, కండరాల సంబంధిత చికిత్సలో కొత్త మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా. రంగనాథ్, డా. రాధిక తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డు అందుకున్న

**మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్**



**కూకట్ పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నేషనల్ అవార్డు 2025 సంవత్సరంకు గాను మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంపిక అయ్యారు. అందులో భాగంగానే తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. రాగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జీవన్ రామ్ నేషనల్ అవార్డు నన్ను రికమెండ్ చేసిన మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఉప్పల్ మార్చి 15 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డివిజన్ ప్రభారీ మల్లిక రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి బల్వంత్ చారి పాల్గొన్నారు సమావేశం ఎజెండా 1) ప్రశిక్షణ శిబిరం ఏర్పాటు పై చర్చ 2)డివిజన్ లో తీసుకోబోయి కార్యక్రమాల గురుంచి 3) డివిజన్ లోని పలు అంశాలు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుచోలేటి బ్రహ్మచారి జాజుల నగేశ్ గౌడ్ ఈగ లక్ష్మణ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువల రమేష్ సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డివిజన్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్ నామ అనిత అంజి రెడ్డి కార్యదర్శి స్వామి గౌడ్ మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ నాయకులు ఆడెపు రమేశ్ మంగ శరత్ ముదిరాజ్ ఆకుల రాకేష్ మన్నె గిరిబాబు జయరాం నవీన్ స్వామి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

## తోఫాను పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

### - బొల్లారం లాల్ బజార్ జామియా మజీద్ వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ



**బోయిన్ పల్లి, మార్చి 15.(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫాను ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. బొల్లారం లాల్ బజార్ ప్రాంతంలోని జామియా మజీద్ వద్ద స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ఈ తోఫాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సౌభ్రాతృత్వంతో జీవించాలని, ముస్లిం సోదర సోదరీమణులందరికీ ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న ఈ తోఫాలు పేద కుటుంబాలకు ఉపయుక్తంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, బాలరాజు, ఇక్బాల్, గఫార్ ఖాన్, నవీన్, ప్రేమ్ కిరణ్, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

### పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదరులు



**మేడ్చల్,మార్చి 15 (ప్రజాజ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్లోని గౌడవేల్లి వార్డు కార్యాలయం వద్ద ముస్లిం సోదర,సోదరీమణులకు ప్రభుత్వం తరపున రంజాన్ కానుక (తోఫా)ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. గుండ్లపోచంపల్లి డివిజన్ గౌడవేల్లిలో ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రంజాన్ తోఫాలను తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, గౌడవల్లి మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, గౌడవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ వినోద్ గౌడ్, గౌడవల్లి గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు డి గోపాల్,మాజీ వార్డు సభ్యులు నాగులూరి సుధాకర్, ఎల్ రాజు గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో పేద, అవసరమైన ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో మంచి కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీ సోదరులకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు,స్థానిక నాయకులు, ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నమ్మించి వంచించింది.. ఆశ్రయమిచ్చిన ఇంటికే కన్నం..

### - 24 గంటల్లోనే నిందితులను పట్టుకున్న బాలానగర్ పోలీసులు



**బాలానగర్, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** అయ్యో పాపం" అని ఆశ్రయమిస్తే.. అదను చూసి ఆ ఇంటికే కన్నం వేసిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. నమ్మిన వారిని మత్తులో ముంచి, లక్షల విలువైన సొత్తుతో ఉడాయించిన కేటుగాళ్లను పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఆదర్శ్ నగర్ నివాసితురాలు యర్రమిల్లి హిమ బిందు వద్దకు ఆమె దూరపు బంధువైన చేరకుపల్లి లక్ష్మి సర్వాణి (35) కొద్దిరోజుల క్రితం వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని చెప్పడంతో మానవత్వంతో హిమ బిందు ఆమెకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు. అయితే, ఈ ఆదరణను ఆసరాగా చేసుకున్న లక్ష్మి సర్వాణి.. ఇంటిని దోచుకోవాలని పథకం పన్నింది. మార్చి 13న ఇంట్లో వారు అప్రమత్తంగా లేని సమయంలో వారికి మత్తు పదార్థం ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసింది. అనంతరం తన అనుచరులైన పర్వతం కిరణ్ కుమార్ (30), కొనపర్తి యశ్వంత్ (19), భారడి దిలీప్ (23), శివ సహాయంతో ఇంట్లోని విలువైన బంగారు, వెండి ఆభరణాలను దోచుకుని పరారైంది. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన బాలానగర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలను (సీసీటీవీ, సెల్ టవర్ డేటా) విశ్లేషించారు. నిందితులు తప్పించుకునే లోపే శనివారం వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన సూత్రధారి లక్ష్మి సర్వాణితో పాటు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, శివ అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుండి పోలీసులు భారీగా రికవరీ చేశారు. మొత్తం విలువ సుమారు రూ. 15.50 లక్షలుగా తెలిపారు. అందులో బంగారం: 30 తులాలు, వెండి: 2.3 కిలోలు, 4 సెల్ ఫోన్లు ఉన్నాయి. కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే దొంగలను పట్టుకుని, సొత్తును స్వాధీనం చేసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, క్రైమ్ బృందాన్ని ఏసీపీ నరేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిబ్బందికి నగదు పురస్కారాలను అందజేశారు.

# జిల్లా బీజేపీ కార్యదర్శిగా గౌండ్ల కృష్ణ గౌడ్

### - పార్టీ బలోపేతమే లక్ష్యం:

### - బిజెపి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్

**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులైన గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు గౌండ్ల కృష్ణ గౌడ్ను పార్టీ నాయకత్వం జిల్లా కార్యదర్శిగా నియమించింది. పార్టీకి ఆయన ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గతంలో బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడిగా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కృష్ణ గౌడ్ కార్యకర్తలతో సమన్వయం సాధిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు, జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాశ్తో పాటు సహకరించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతం తో పాటు



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



### - ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అభినందన కార్యక్రమం

**మొయినాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ, ప్రతిరోజూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ పరిశుభ్రతను కాపాడడంలో వారు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని, వారి కృషి వల్లే గ్రామం ఆరోగ్యకరమైన వాతావరణంలో కొనసాగుతుందని నాయకులు కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలను సమాజం ఎప్పటికీ మరవలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం జాగీర్ 4వ వార్డ్ సభ్యుడు బంది అనిల్ ముదిరాజ్, పంచాయితీ కార్యదర్శి శివ శంకర్, 10వ వార్డ్ సభ్యుడు సుభాష్ రెడ్డి, మాడి దినేష్ రెడ్డి, బిక్షపతి గౌడ్, కొండకళ్ల మహేందర్, కొండకళ్ల రవి, కొండకళ్ల శ్రీకాంత్, ఉపేందర్ యాదవ్, కొంతం నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# జెమినీలో సరికొత్త కామెడీ షో మాస్ జాతర

## - బుల్లితెరపై సోషల్ మీడియా స్టార్లు
## - మాస్ లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ షురూ




**శేరిలింగంపల్లి,మార్చి 15 (ప్రజాజ్యోతి):** తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించేందుకు జెమినీ టీవీ సిద్ధమైంది.మాస్ జాతర' పేరుతో రూపొందించిన ఈ మెగా వీకెండ్ కామెడీ షోను ఆదివారం హైదరాబాద్‌లోని నెక్సస్ మాల్‌లో సినీ తారలు, కమెడియన్ల సందడి మధ్య ఘనంగా ప్రారంభమైంది.సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, కళాకారులతో కూడిన ఈ వినూత్న స్కిట్ కాంపిటీషన్ ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి తొమ్మిది గంటలకు ప్రసారం కానుంది.నవదీప్,జానీ మాస్టర్,బిందు మాధవి జడ్జీలుగా వ్యవహరిస్తున్న ఈ షోకు దీపికా పిల్లి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.వీకెండ్ ఈవెనింగ్ వేళల్లో కడుపుబ్బా నవ్వించడమే లక్ష్యంగా కళాకారులు అందించే వినోదాల విందు ఈ మాస్ జాతర.ఇది కేవలం పోటీ మాత్రమే కాదు,ఇదొక హాస్యపు వేడుక.ప్రతి ఇంటా నవ్వులు కురిపించేందుకు జెమినీ టీవీ ఈ మెగా వీకెండ్ షోను మన ముందుకు తెచ్చింది. నిన్నటి వరకు స్మార్ట్ ఫోన్ తెరలకే పరిమితమైన ప్రతిభ, ఇకపై బుల్లితెరపై విశ్వరూపం చూపిస్తూ మీ వీకెండ్స్‌ను మాస్ లెవల్‌లో ఎంటర్టైన్ చేయనుంది.నవ్వుల జల్లులు కురిపిస్తూ హై–ఎనర్జీ వినోదాన్ని పంచే ఈ షో ప్రతి శని, ఆదివారం ప్రసారం కానుంది.మాస్ జాతర అనేది అద్భుతమైన వినోదాన్ని అందించేలా రూపొందించబడిన ఒక వైవిధ్యమైన స్కిట్ బేస్డ్ కామెడీ కాంపిటీషన్.ఈ షోలో పలు కామెడీ టీమ్‌లు స్టేజ్ మీద తమ అద్భుతమైన ప్రదర్శనలతో పోటీపడతాయి.జడ్జీల మార్కుల కోసం పోటీపడుతూ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడమే ఈ షో ప్రధాన ఉద్దేశం. ఈ షోలో ప్రతి ఎపిసోడ్‌లోనూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు,యూట్యూబర్లు, కళాకారులు ఉంటారు.దీనివల్ల ప్రేక్షకులకు సరికొత్త, వినోదాత్మకమైన కంటెంట్ అందుతుంది. కంటెస్టెంట్లను దిశానిర్దేశం చేయడానికి దీపికా రంగరాజు, సుప్రిత మెంటర్లుగా వ్యవహరిస్తారు. వీరు కేవలం పోటీదారుల పెర్ఫార్మెన్స్‌ను మెరుగుపరచడమే కాకుండా, స్టేజ్ మీద తమ సందడితో,సరదా సంభాషణలతో షోకి మరింత జోష్ తీసుకువస్తారు.వెరసి ఈ మాస్ జాతర వారాంతాల్లో ఒక గొప్ప కామెడీ షోగా మారనుంది.సందడిగా మారిన నెక్సస్ మాల్'మాస్ జాతర' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రముఖ హాస్యనటులు సద్దాం, పవిత్ర, యాదమ్మ రాజు, వెంకీ,యోధ లైవ్ కామెడీ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.జడ్జీలు జానీ మాస్టర్, హీరో నవదీప్,హోస్ట్ దీపికా పిల్లి కూడా ప్రేక్షకులతో ముచ్చటించారు.వేదికపై ఉత్సాహభరితమైన ప్రదర్శనలు, ప్రేక్షకులతో కలిసి చేసిన సందడి, త్వరలో ప్రారంభం కాబోయే ఈ షో ప్రచార ప్రకటనలతో ఈ వేడుక ఘనంగా జరిగింది.

# ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



**మేడ్చల్, మార్చి 15 (ప్రజాజ్యోతి):** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ పండుగ రాను ఉండడంతో ముస్లిం పేద కుటుంబాలకు తోఫా పంపిణీ చేయడం ఎంత సంతృప్తిగా ఉందని ఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ పరిధిలోని గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాలలో ఉన్నటువంటి పేద ముస్లిం కుటుంబాలకు సుమారు 250 రంజాన్ తోఫా కిట్లను స్థానిక నాయకులుతో కలిసి రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆదివారం పంపిణీ చేశారు. ముస్లింలు రంజాన్ ఉపవాసాలను అనుసరిస్తూ పండుగను పవిత్రంగా జరుపుకుంటారని అన్నారు. తన వంతు సహాయంగా ప్రతి ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉద్దేశంతో తోఫా కిట్లను అందజేస్తున్నట్లు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లయక్ అలీ, పాషా, ఇజాక్, సాబీర్, జావేద్, రఫిక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం

## - గ్రామ సర్పంచ్ మనీల నరహరి రెడ్డి
## - పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**చేవెళ్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి):** గ్రామ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం అని దేవరంపల్లి గ్రామ సర్పంచ్ మనీలా నరహరి రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దేవరంపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత సేవలను అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు యాదయ్య, చంద్రయ్యలను గ్రామ ప్రజల సమక్షంలో శాలువాలు కప్పి సత్కరించారు. గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీలా నరహరి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రతను కాపాడడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సేవలు గ్రామానికి ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మున్నూరు మహేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్గత డ్రైనేజీ పనులు ప్రారంభం



**తలకొండపల్లి మార్చ్15 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోనికోరింతకుంట తండాలో ఆదివారం గ్రామ సర్పంచ్ మూడవత్ సరోజ రవీందర్,ఉపసర్పంచ్ నరసింహ అధ్వర్యంలో అంతర్గత డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీశైలం,వార్డు సభ్యులు భీమా బాలు,వినోద్,శోభ,స్వాతి,వసంత శక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సేవతో సేవారత్న సాధించిన కృష్ణమోహన్



**చేవెళ్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి):** సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ గుర్తింపు పొందిన చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన వార్డుకు చెందిన కృష్ణమోహన్ ముదిరాజ్‌కు జాతీయ స్థాయి 'సేవారత్న అవార్డు' లభించింది. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ ఆల్ ఇండియా రైటర్స్ వేదిక సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా కృష్ణమోహన్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణమోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ. తనకు లభించిన ఈ గౌరవాన్ని మరింత బాధ్యతగా తీసుకుని సమాజ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు.

# నగరంలో మొట్టమొదటి ఆర్గానిక్ ఐస్ క్రీమ్ క్రీమరీ



**బంజారాహిల్స్,మార్చి14(ప్రజాజ్యోతి) :** భారతదేశపు మొట్టమొదటి ప్రీమియం ఆర్గానిక్ క్రీమరీ ఐస్‌క్రీమ్ బ్రాండ్ తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజమైన పాలు, తాజా పండ్లతో తయారైన రసాయన రహిత ఐస్‌క్రీమ్‌లను అందిస్తుందన్నారు. హైదరాబాద్, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ తో కలిపి 9వ స్టోర్ ని ప్రారంభించిందన్నారు. ఈ స్టోర్‌ను డాక్టర్ సుహాస్ బి. శెట్టి యాజమాన్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడ నూరు శాతం ఆర్గానిక్ మరియు ఫామ్ ఫ్రెష్ పదార్థాలతో తయారుచేసిన ఐస్‌క్రీమ్‌లు లభ్యమవుతాయి అని తెలిపారు. ఈ ఐస్‌క్రీమ్‌ల తయారీలో శుద్ధమైన ఏ2 పాలు, ఆర్గానిక్ బట్టర్, ఆర్గానిక్ ధాగా మిశ్రీ, ఆర్గానిక్ పండ్లు, గొంధ్ గమ్ (తినదగిన గమ్), వెజిటబుల్ ఎక్స్‌ట్రాక్ట్ కలర్స్, ఆర్గానిక్ కోకో, ఆర్గానిక్ బెల్లం, ఆర్గానిక్ స్టీవియా వంటి స్వచ్ఛమైన పదార్థాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఐస్‌బర్గ్‌లో వెనిలా, బటర్‌స్కాచ్ వంటి క్లాసిక్ ఫ్లేవర్లతో పాటు సీతాఫల్, టెండర్ కొబ్బరి, చిక్కూ, జామ వంటి ఆర్గానిక్ ఫ్రూట్ ఫ్లేవర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతేకాకుండా చార్కోల్, మలై ఖుర్మా, గులాబ్ జామున్ వంటి వినూత్న ఫ్లేవర్లను కూడా అభివృద్ధి చేసి వినియోగదారులకు అందిస్తున్నారన్నారు. ఆర్గానిక్ క్రీమరీ నిర్వహకులు డాక్టర్ సుహాస్ బి. శెట్టి మాట్లాడుతూ,"ప్రతి స్కూప్‌లో ఆనందాన్ని అందించడం మా లక్ష్యం. మా వినియోగదారులు చూపిస్తున్న నమ్మకానికి కృతజ్ఞతలు. నాణ్యత, రుచి మరియు వినూత్నతలో మరింత మెరుగైన సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము," అని తెలిపారు.

# గొంతు కోసి మహిళ దారుణ హత్య



**మేడ్చల్, మార్చి 15(ప్రజాజ్యోతి):** ఓ వివాహిత మహిళను గొంతు కోసి దారుణంగా హత్య చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో నిర్మానుష్యంగా ఉన్నటువంటి స్థలంలోని ఓ రూములో హత్యకు గురైన వివాహిత మహిళ అమృతదేహాన్ని స్థానికులు గమనించి భయాందోళనకు గురై మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న సెక్టార్ ఎస్సై అనిత ఘటన స్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలించారు. నేరం జరిగిన ప్రాంతలో ఆధారాలను క్లూస్ టీమ్ బృందం సేకరించారు. ఎస్సై అనిత వివరాల ఇలా.. బాన్సువాడకు చెందిన సుజాత 35, శివకృష్ణ అనే వ్యక్తితో గత పది రోజుల క్రితం మేడ్చల్ కు వచ్చారు. రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలోని రూములో నివసిస్తూ కూలీ పని చేసుకునేవారు. శివకృష్ణ సుజాతకు భర్త అవుతాడో లేదో తెలియాల్సి ఉంది, ప్రస్తుతం శివ కృష్ణపై అనుమానం వ్యక్తం చేస్తున్నాము. సుజాత హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామని ఎస్సై అనిత వెల్లడించారు.

# భూదేవి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

## - 200 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ



**అల్వాల్ మార్చి 15 (ప్రజా జ్యోతి)** భూదేవి నగర్‌లోని షాలూమ్ ప్రేయర్ హౌస్ చర్చ్ లో ఆనంద్ గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్యంపై ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేద మరియు అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు డా. మైఖేల్, డా. సుప్రియా, డా. రుహీ, ఆంకాలజిస్ట్ డా. రాకేష్ శేఖర్ గౌడ్ సేవలు అందించారు. అలాగే డైటీషియన్ ఎం. షిర్లీ లిల్లియన్ ఆరోగ్యంపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో విజయశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద సంఖ్యలో వినియోగించుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈద్ కా తోఫాగా ముస్లిం పేదలకు దుస్తులు




**చేవెళ్ల, మార్చి 15(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా ప్రభుత్వం తరఫున ఈద్ కా తోఫాగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి 11వ వార్డులో పేద ముస్లిం కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ చాన్ పాషా మాట్లాడుతూ.. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాల ద్వారా మనసును పవిత్రం చేసుకునే అవకాశం ఈ మాసంలో లభిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నెల రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తూ అల్లాపై భక్తితో ముస్లిం సోదరులు ఆధ్యాత్మిక చింతనలో గడపడం గొప్ప విషయమన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలు పెంపొందించడంలో రంజాన్ మాసం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సదర్ మహమ్మద్ యునూస్, కమిటీ సభ్యులు మహమ్మద్ దతర్, మహమ్మద్ కలీం, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కుంట్లూరు జిఎస్ ఎస్టేట్‌లో మైనార్టీలకు ఇఫ్తార్ విందు, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాలా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి15(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఎన్నికల సమయంలోనే వారికి మైనార్టీల సంక్షేమం గుర్తుకు వస్తుందని అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో బి బ్లాక్ కుంట్లూరు లోని జిఎస్ ఎస్టేట్ లో తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సోదర సోదరీమణుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇఫ్తార్ విందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న గిఫ్ట్ లను మైనారిటీ సోదరీమణులకు ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో బి బ్లాక్ లో నివసించే మైనారిటీ సోదరులందరికీ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించడం జరిగిందన్నారు. కులం మతం అనే తారతమ్య భేదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూపించదన్నారు. హిందూ ముస్లింలు సోదరులని వారంతా కలిసి ఉండాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బీసీలు ఎస్టీలు ఎస్సీలు మైనార్టీలు అందరూ ఒకే కుటుంబ సభ్యులు వలె కలిసి ఉంటూ అన్ని పండుగలను కలిసి జరుపుకోవాలన్నారు. అందరి సహకారంతో ఇఫ్తార్ విందు కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు విద్య విజయేందర్ రెడ్డి, అనుపమ సుప్రసేనారెడ్డి, పసుల రాజేందర్, సిద్ధంకి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ గ్రామ సర్పంచ్ మందు గుల శ్రీశైలం, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కమలానగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోకుల మదన్ రెడ్డి

## - కుర్చీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన కాలనీవాసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి15(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం కమలానగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించగా కాలనీవాసులు స్వచ్ఛందంగా విచ్చేసి తమ అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమై సాయంత్రానికి ఫలితాలు వెలుపడ్డాయి. అధ్యక్షుడిగా గోకుల మదన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా మిరియాల గణేష్‌రావు, అయ్యవారి పుష్పాంజలి, జనరల్ సెక్రటరీగా తుమ్మల సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ లుగా తౌటమ్ సంగ్రామ్, బోయిని లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గా జక్కిడి సునీతా రెడ్డి, దంతూరి వెంకటేష్ గౌడ్, ట్రెజర్ చౌదరి దివాకర్ లింగం, మొత్తం 817 ఓట్లు పోలవగా సభ్యులందరికీ సుమారు 40 నుండి 50 ఓట్ల మెజార్టీతో తమ ప్రత్యర్థులపై విజయ దుందుభి మోగించారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంటుంది. ఈ సందర్భంగా వారు టపాకాయలు పేల్చి, బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కుర్చీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన తకమలానగర్ కాలనీవాసులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీ సంక్షేమం కోసం తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. కమలా నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఆదివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్. రవిబాబు తన సిబ్బందితో పోలింగ్ కేంద్రానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

# హనుమంత్ రెడ్డికి జాతీయ సేవా రత్న

## - తిరుపతిలో అవార్డు స్వీకరణ



**చేవెళ్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కమ్మెట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి జాతీయ స్థాయి లి'సేవారత్న అవార్డు'లిను అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన 18వ ఆల్ ఇండియా రైటర్స్ వేదిక సమావేశంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. స్వగ్రామం కమ్మెట ప్రజలకు ఇంతకాలం సేవ చేశానని, ఇకముందు కూడా ప్రజలకు అవసరమైనప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బలిజ గుడా గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి15 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని బలిజగూడ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్ పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ సిబ్బందికి శాలువాతో ఘనంగా సత్కరించి పారిశుద్ధ్య కిట్లను వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు నరేష్, గ్రామ సెక్రెటరీ రహీం పాషా, వార్డు సభ్యులు బుర్ర రాణి రమేష్, ఇరికి లావణ్య చిరంజీవి, ఉప్పు నిర్మల శ్రీకాంత్, ఉప్పు జ్ఞానేశ్వర్, బుర్ర మహేష్, మేడి దశరథ్ గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఎస్సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15(ప్రజా జ్యోతి):** జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎస్సి సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" కింద పలు స్వయం ఉపాధి పథకాలను ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అండ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ తివారి తెలిపారు. ఈ పథకాలలో రూ. 1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (90 శాతం సబ్సిడీ), రూ. 3 లక్షల వరకు ఎలక్ట్రిక్ త్రిచక్ర ఆటోలు (ప్యాసింజర్,గూడ్స్) -- 70 శాతం సబ్సిడీ, అలాగే రూ. 3 లక్షల నుండి రూ. 7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ తోపాటు వ్యవసాయ అనుబంధ యూనిట్లు (రూ. 5 లక్షల వరకు 60 శాతం సబ్సిడీ) అందించనున్నారు. ఉపాధి పథకాల కోసం 21--50 సంవత్సరాల వయస్సు గల వారు, భూసంబంధ, వ్యవసాయ--సోలార్ పరికరాల పథకాల కోసం 21--60 సంవత్సరాల వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1. 50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలు మించరాదు. అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కులం, ఆదాయ ధృవపత్రం (ఒక సంవత్సరం లోపు), ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఎఫ్ ఎస్ సి), డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. బీపీఎల్ కుటుంబాలకు చెందిన అర్హులే దరఖాస్తు చేయవచ్చు. అర్హత కలిగిన అభ్యర్థులు టి జి ఓ ఎం ఎం ఎస్ ఆన్లైన్ జూం:7/స్త్రశీఎఎ-ంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ద్వారా మార్చి 17 నుండి 24, 2026 వరకు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్సి కార్పొరేషన్ కార్యాలయం (రూమ్ నం. ఎస్ -11 అండ్ 12, రెండో అంతస్తు, ఐ డి ఓ సి)ను లేదా 08416-255866 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# జనాభా లెక్కల 2027 శిక్షణ కార్యక్రమం ప్రారంభం

### - హాజరైన జడ్పీ సీఈఓ సుధీర్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 15(ప్రజా జ్యోతి):** ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జనాభా లెక్కలు--2027కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డి. ఆర్. ఓ, జడ్పి సీఈఓ సుధీర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. ఆర్. ఓ మంగీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే నిర్వహించి జనాభా గణన చేపట్టాలని తెలిపారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా)మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని, రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027లోనిర్వహించబడుతుందని చెప్పారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలకు జనాభా గణాంకాలు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈసారి జనాభా లెక్కలను మొబైల్ యాప్, వెబ్ పోర్టల్‌ల ద్వారా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జనాభా లెక్కల అధికారులు శ్రీకాంత్ నాయక్, వంగపండు గీత పీపీటీ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, తాండూర్ డి. ఆర్. ఓ అనిత, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, రవిచంద్ర, రాఘవేందర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో రెండవ రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తొలిరోజు ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా ఈ నాటక ప్రదర్శన కొనసాగింది. ఈ నాటకంలో హోలియా దేవి,గౌతమమునికి కళ్యాణోత్సవంతో ముగింపుగా ఈరోజు రెండవ రాత్రి నాటక ప్రదర్శనం భాస్కర్ పంతులు ఆధ్వర్యంలో పోచమ్మ,మైసమ్మ అమ్మవార్లకు బోనాలతో పోతు రాజులతో ఈ నాటకం ప్రారంభం అవుతుంది. శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకం అనేది తెలుగు జానపద కళారూపాలలో ఒకటైన యక్షగానం లేదా బాగోతంలో భాగంగా ప్రదర్శించబడే ఒక ప్రసిద్ధ నాటకం. ఈ నాటకం ప్రధానంగా వికారాబాద్ జిల్లా ప్రాంతాల్లోని గ్రామాల్లో పండుగలు,జాతరల సమయంలో ప్రదర్శించబడుతుంది. ఈ నాటకం యొక్క ప్రధానాంశాలు ఇక్కడ ఉన్నాయి:కథా నేపథ్యం:రేణుక దేవి (ఎల్లమ్మ),ఆమె భర్త జమదగ్ని మహర్షి,మరియు కుమారుడు పరశురాముని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. పతివ్రత అయిన శ్రీ రేణుక దేవి మనసులో కలిగిన ఒక చిన్న విచలనం వల్ల జమదగ్ని ఆగ్రహించి,తన కుమారుడైన పరశురాముడిని తల్లి తల నరకమని ఆదేశించడం ఈ నాటకంలో కీలక ఘట్టం. ప్రదర్శన శైలి: గ్రామీణ కళాకారులు రంగురంగుల దుస్తులు,కిరీటాలు ధరించి,హార్మోనియం మరియు తబలా వాయిద్యాల తోడుతో



పద్యాలు,పాటలు మరియు సంభాషణల ద్వారా ప్రదర్శిస్తారు. ప్రాముఖ్యత కలిగిన గ్రామాలు:వికారాబాద్ జిల్లాలోని చాలా గ్రామాలలో గ్రామాల్లో ఈ నాటకాలు ఇప్పటికీ ఎంతో ఉత్సాహంగా ఐదు రోజుల పాటు ప్రదర్శించబడుతుంటాయి సామాజిక కోణం: ఈ నాటకంలో భక్తితో పాటు,హాస్యం కోసం నారదుడు లేదా విదూషకుడు పాత్రలు ప్రేక్షకులను అలరిస్తాయి.

# సయ్యద్ అలీపూర్‌లో ఘనంగా నూతన పట్టువస్త్రాల వేడుక

### కాంగ్రెస్ సీనియర్ నేత వెంకటరెడ్డి ఇంట్లో సందడి

**మోమిన్‌పేట్. మార్చి 15( ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండలంలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నేత వెంకట్ రెడ్డి -- చంద్రకళ దంపతుల పిల్లలు హన్సిక, హర్షవర్ధన్ రెడ్డి ల నూతన పట్టువస్త్రాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాంరెడ్డి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుక ఆనందోత్సాహాల మధ్య జరిగింది. చిన్నారులు హన్సిక, హర్షవర్ధన్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని పెద్దలు ఆశీర్వదించారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులను కుటుంబ సభ్యులు ఆత్మీయంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, మల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, అంజిరెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్, మండల ఐసీసీ అధ్యక్షులు ఎల్. కృష్ణ, దుర్గంచెరువు సర్పంచ్ లావణ్య మోహన్, సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్, ఎం. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక గ్రామంలో ఆనంద వాతావరణంలో సాగగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆలూరులో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

**చేవెళ్ల మార్చి 15(ప్రజా జ్యోతి):** ఆలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల కోసం ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి, కొండాపూర్ జిల్లా ఆసుపత్రి నుండి నిపుణ వైద్యులు హాజరై రోగులకు వైద్య సేవలు అందించనున్నారు. ఈ శిబిరంలో ప్రసూతి ఉ స్త్రీ రోగ విభాగంలో డా. సిరి చందన, బాల వైద్య విభాగంలో డా. అఫ్రీన్ ఖాన్, నేత్ర వైద్య విభాగంలో డా. ఉమా మహేశ్వరి, ఆర్థోపెడిక్ విభాగంలో డా. ఆర్. సుష్మా శ్రీ, దంత వైద్య విభాగంలో డా. బి. జ్యోతి, సాధారణ వైద్య విభాగంలో డా. ఏడిగా రోహిత వైద్య సేవలు అందించనున్నారు. ఆలూరు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు కోరారు.

# నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత హెల్త్ క్యాంప్ :డాక్టర్ గోపాల్



**బషీరాబాద్ మార్చి 15 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలోని నావల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం10 గంటల ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు డాక్టర్ గోపాల్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో స్పెషల్ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వివిధ గ్రామ ప్రజలు వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత హెల్త్ క్యాంపు ను విజయవంతం చేయాలని డాక్టర్ గోపాల్ పిలుపునిచ్చారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మార్చి 15 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తుప్పుడు వెంకటయ్య కుమారుని వివాహావేడుకలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీం-ర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలిరెడ్డి, కర్ణం పురుషోత్తం, ఎక్మాయి సర్పంచ్ మధు శశికళ, కాశప్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్ యువ నాయకుడు రోహిత్ మహారాజ్



**బషీరాబాద్ మార్చి 15 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలోని మహారాజుల బంధు రాఘవేందర్ ముదిరాజ్ కూతురి డోల రోహణం కార్యక్రమంలో ఎక్మాయి గ్రామ ఉప సర్పంచ్ తుప్పుడు వెంకటయ్య కుమారుని వివాహానికి బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్ హాజరై నూతనవదు పరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్, సిద్ధార్థ, మునిర్, సాబన్న, దన్సింగ్, సాయిలు గౌడ్, రాము నాయక్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.